## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:133 | సోమవారం డిసెంబర్ 8 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఇండిగో వ్యవహారం..

### ప్రయాణికులకు తీవ్ర మానసిక క్షోభ: కేంద్ర మంత్రి



ఇండిగో కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయంతో దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలతో ప్రయాణికులు ఎంతో మానసిక క్షోభకు గురయ్యారని పౌరవిమానయానశాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ అన్నారు. పేజి 2లో

## సామూహిక గీతా పారాయణం.. లక్షలాది మంది హాజరు!



2లో

## సరిహద్దు రహదారులు.. జాతీయ భద్రతకు జీవనాధారాలు: రాజ్‌నాథ్ సింగ్



లేహ్: 'సరిహద్దు రహదారులు.. జాతీయ భద్రతకు జీవనాధారాలు' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యవసర సమయాల్లో సత్వరం స్పందించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో రూ.5000 కోట్లతో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్మించిన 125 ప్రాజెక్టులను ఆదివారం ఆయన జాతికి అంకితం చేశారు. పేజి 2లో

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటాం:

## డాలస్‌లో మంత్రి లోకేశ్

- కూటమి భవిష్యత్తు: ఎన్డీయే కూటమి మరో 15 ఏళ్లు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుందని, విడాకులు, మిస్ ఫైర్‌లు, క్రాస్ ఫైర్‌లు లేకుండా పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.
- రెడ్ బుక్/చట్టం: రెడ్‌బుక్ తన పని తాను చేసుకుపోతోందని, చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు అని, ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదని స్పష్టం చేశారు.
- చంద్రబాబు అరెస్ట్: చంద్రబాబును 53 రోజులు అక్రమంగా జైలులో ఉంచినప్పుడు ప్రవాసాంధ్రులు తమకు అండగా నిలిచారని గుర్తుచేసుకున్నారు.



మిగతాది 2లో

## గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చినా.. దోపిడీ ఆగలేదు: కిషన్‌రెడ్డి



- ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.
- రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో నెరవేర్చని హామీలను పేర్కొంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.

2లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ముస్తాబైన హైదరాబాద్



- సన్నాహాలు: దేశ, విదేశాల ప్రతినిధులను ఆకట్టుకునేలా హైదరాబాద్ నగరం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ కోసం ముస్తాబైంది.
- ఏర్పాట్ల లక్షణం: అత్యాధునిక టెక్నాలజీ హంగులు మరియు తెలంగాణ ప్రత్యేక ఆకర్షణల మేళవింపుతో ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి.
- ప్రదర్శనలు: ప్రముఖ ప్రదేశాలు, చెరువులు, రహదారుల వద్ద హైటెక్ ప్రొజెక్షన్లు, డిజిటల్ రూపంలో ప్రదర్శనలు మరియు ఆధునిక విజువల్ ఎఫెక్ట్‌లతో పెట్టుబడుల పండగ వాతావరణం సృష్టించారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా హైదరాబాద్ నగరం ముస్తాబైంది. ఓ వైపు అత్యాధునిక టెక్నాలజీ హంగులు.. మరోవైపు తెలంగాణ ప్రత్యేక ఆకర్షణల మేళవింపుతో ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రముఖ ప్రదేశాలు, చెరువులు, రహదారులు, సమిట్ వేదిక.. ఇలా అన్ని చోట్లా హైటెక్ ప్రొజెక్షన్లు, డిజిటల్ రూపంలో ప్రదర్శనలు, ఆధునిక విజువల్ ఎఫెక్టులతో ప్రత్యేకంగా పెట్టుబడుల పండగ వాతావరణం సృష్టించారు. పేజి 2లో

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు



వెంకటాచలం: తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదుతో.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై నెల్లూరు జిల్లా వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. చవటపాలెం సొసైటీ ఛైర్మన్ రాధాకృష్ణమనాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## ఉడుపిలోని శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్



- ఉడుపి పర్యటన: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించారు.
- కార్యక్రమం: 'బృహత్ గీతోత్సవ' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఉడుపి: కర్ణాటకలోని ఉడుపిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించారు. పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో భగవద్గీత గొప్పతనాన్ని వివరించేందుకు ఏర్పాటు చేసిన 'బృహత్ గీతోత్సవ' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పవన్ హాజరయ్యారు. ఉడుపిలో శ్రీకృష్ణ దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు. "ధర్మాన్ని మీరు కాపాడితే.. అది మిమ్మల్ని కాపాడుతుంది. నా గోశాలలో 60 ఆవులు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఆవులను సంరక్షించేందుకు ముందుకు రావాలి" అని పవన్ విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 9న 'విజయ్ దివస్' ఘనంగా నిర్వహించాలి: కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ దీక్ష ఫలించిన డిసెంబర్ 9న రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా 'విజయ్ దివస్' వేడుకలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ సంబరాలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కేసీఆర్ 2009, నవంబర్ 29న నిరాహార దీక్ష చేపట్టారు. ఈ క్రమంలోనే డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ దీక్ష ఫలించిన రోజున రాష్ట్ర వ్యాప్తంగా 'విజయ్ దివస్' పేరుతో పండుగలా జరుపుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ప్రయాణికుల రద్దీ.. చర్లపల్లి, హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు



- కారణం: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇండియన్ రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది.
- ప్రారంభ స్థానాలు: ఈ రైళ్లు చర్లపల్లి మరియు హైదరాబాద్ నుంచి నడవనున్నాయి.

హైదరాబాద్: రద్దీ దృష్ట్యా ఇండియన్ రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. చర్లపల్లి, హైదరాబాద్ నుంచి ఈ ప్రత్యేక రైళు నడవనున్నాయి. చర్లపల్లి–యలహంక, చర్లపల్లి–షాలిమార్ మధ్య 4 ప్రత్యేక రైళ్లు, హైదరాబాద్–కొట్టాయం, చర్లపల్లి–హెచ్.నిజాముద్దీన్ మధ్య 4 ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ఏపీలోని పలు రైల్వేస్టేషన్ల మీదుగా పలు రైళ్లు ప్రయాణించనున్నాయి. ప్రత్యేక రైళ్లలో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయాన్ని రైల్వేశాఖ కల్పించింది. పేజి 2లో

## కడప నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్.. 11న ప్రత్యేక సమావేశం



కడప: కడప నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ రెండు రోజుల కిందటే కడప మేయర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో.. పేజి 2లో

# ప్రయాణికుల రద్దీ.. చర్లపల్లి, హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు

మొదటి పేజీ తరువాయి

సోమవారం (రేపు) రాత్రి 9.45 గంటలకు చర్లపల్లి నుంచి హెచ్.నిజాముద్దీన్‌కు, 10న ఉదయం 4 గంటలకు హెచ్.నిజాముద్దీన్ నుంచి చర్లపల్లికి ప్రత్యేక రైలును నడపనున్నారు. సోమవారం రాత్రి 10 గంటలకు చర్లపల్లి నుంచి యలహంకకు, ఈనెల 9న మధ్యాహ్నం ఒంటి గంటకు యలహంక నుంచి చర్లపల్లికి ప్రత్యేక రైలు బయల్దేరుతుంది. సోమవారం రాత్రి 9.35 గంటలకు చర్లపల్లి నుంచి షాలిమార్‌కు, ఈనెల 10న మధ్యాహ్నం 12.10 గంటలకు షాలిమార్ నుంచి చర్లపల్లికి ప్రత్యేక రైలు నడపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రేపు రాత్రి 9.50 గంటలకు హైదరాబాద్ నుంచి కొట్టాయానికి, ఈనెల 10న ఉదయం 7.45 గంటలకు కొట్టాయం నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక రైలు నడవనుంది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ముస్తాబైన హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి నగరానికి వచ్చే జాతీయ, అంతర్జాతీయ అతిథులకు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చూపించనున్నారు. సచివాలయం వద్ద త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్‌తో రాష్ట్ర అభివృద్ధి తీరును, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా చూపించడానికి ప్రణాళిక రూపొందించారు.

రైజింగ్ తెలంగాణ విజన్ 2047 లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో డిస్‌ప్లేలు ఏర్పాటు చేశారు. దుర్గం చెరువులో ప్రత్యేక ఆకర్షణగా గ్లోబ్ ఆకారంలో తేలియాడే ప్రొజెక్షన్.. ఇందులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ లోగోను ఇన్‌లిట్ టెక్నిక్‌తో ప్రదర్శించనున్నారు. హుస్సేన్ సాగర్‌లో వాటర్ ప్రొజెక్షన్ ద్వారా భారత్ ఫ్యూచర్ సిటీ, మహిళా సాధికారత, యువత–రైతు ప్రధాన కార్యక్రమాలు, 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం వంటి ముఖ్య అంశాలను ప్రదర్శించనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి సమిట్ వేదిక వరకు వెళ్లే రోడ్డుపై భారీ డిజిటల్ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఈ స్క్రీన్లపై భారత్ ఫ్యూచర్ సిటీకి ఎలా చేరుకోవాలి.. ఎంత దూరం.. వంటి వివరాలు పొందుపరిచారు. నగర వ్యాప్తంగా గ్లోబల్ సమిట్ లోగోతో తయారు చేయించిన 1500 రంగురంగుల జెండాలతో వేడుక వైభవాన్ని చాటనున్నారు. హైదరాబాద్ నగరంలో పది వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక సమాచార స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ గ్లోబల్ సమిట్‌కు సంబంధించిన వివరాలు, ఫ్యూచర్ సిటీ ప్రణాళిక, డిజిటల్ స్క్రీన్లపై విజువల్స్, సమిట్ బ్రోచర్లు అందుబాటులో ఉంచనున్నారు. వాలంటీర్లు ప్రజలకు సమిట్ డైలీ షెడ్యూల్‌ను వివరించి అవగాహన కల్పించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అందరి దృష్టిని ఆకర్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసి

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటాం:

మొదటి పేజీ తరువాయి

తెలుగువాళ్లు దశాబ్దాల క్రితమే అమెరికాకు వచ్చారని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. డాలస్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "అమెరికాలో తెలుగువాళ్లు సత్తా చాటారు. మాకు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటాం. కష్టకాలంలో మీరంతా మా కుటుంబానికి అండగా నిలిచారు. స్పీడ్‌కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. వాళ్లు వై నాట్ 175 అన్నారు.. ప్రజలు మాత్రం వై నాట్ 11 అన్నారు. ప్రవాసాంధ్రులకు ఏ కష్టం వచ్చినా ఏపీఎన్ఆర్టీ అండగా ఉంటుంది.

విడాకులు, మిస్ ఫైర్‌లు, క్రాస్ ఫైర్‌లు లేకుండా ఎన్డీయే కూటమి మరో 15 ఏళ్లు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. రెడ్‌బుక్ తన పని తాను చేసుకుపోతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదు. చంద్రబాబుని 53 రోజులు పాటు అక్రమంగా జైలులో ఉంచినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో అందరికీ తెలుసు. అందుకే సిద్ధం సిద్ధం అని బయలుదేరిన పార్టీని ప్రజలు భూస్థాపితం చేశారు. ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్ అయింది. రాబోయే రోజుల్లో రికార్డులు కూడా తిరగరాస్తాం. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌లు ఉంటే.. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. రాష్ట్రంలో మరో పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయం" అని లోకేశ్ అన్నారు.

# గులాబి జెండా పోయి చేయి గుర్తు వచ్చినా.. దోపిడీ ఆగలేదు: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో తెలంగాణ అప్పుల పాలైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో నెరవేర్చని హామీలను పేర్కొంటూ ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ నియంత పాలన, కుటుంబ పాలన చూశామన్నారు. వారి హయాంలో తెలంగాణ ప్రజలు విసిగి పోయారని చెప్పారు. దీంతో కాంగ్రెస్ మాయ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేశారని పేర్కొన్నారు. హస్తం పార్టీ ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారని ప్రశ్నించారు. ఉచిత బస్సు, సన్న బియ్యం తప్ప మరేవీ అమలు కాలేదన్నారు."రాష్ట్రంలో గులాబీ జెండా పోయి చేయి గుర్తు వచ్చిందంతే. దోపిడీ మాత్రం ఆగలేదు. ఏ వర్గంలోనూ మార్పు రాలేదు. పది మంది భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా 2 లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదు? రాష్ట్రంలో భూములు అమ్మకపోతే పథకాలు అమలు చేయలేని పరిస్థితి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి కుటుంబ పార్టీలే.. అవి అక్రమాలకు పెద్దపీట వేస్తున్నాయి" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

ంది.

# ఇండిగో వ్యవహారం..

మొదటి పేజీ తరువాయి

వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఈ పరిస్థితులకు బాధ్యులు ఎవరో గుర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**ఇండిగో సంక్షోభం.. రీఫండ్‌లపై కీలక ప్రకటన**

"ఇండిగో కొన్ని బాధ్యతలను నిర్వర్తించలేకపోయింది. ప్రయాణికులందరూ తీవ్ర మానసిక క్షోభను అనుభవించారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ వ్యవహారంపై డీజీసీఏ ఇప్పటికే విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. అదేవిధంగా ఓ కంట్రోల్ రూమ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇండిగోకు నోటీసులూ జారీ చేసింది. టికెట్ అమ్మకాల విషయంలో అన్ని విమానయాన సంస్థలపై పరిమితులు విధించాం. నలుగురు సభ్యుల కమిటీ తన నివేదికను సమర్పించిన అనంతరం తగు చర్యలు తీసుకుంటాం" అని మురళీధర్ మొహోల్ తెలిపారు. మరోవైపు రవాణా, పర్యాటకం, సాంస్కృతిక వ్యవహారాల పార్లమెంటరీ స్థాయీ సంఘం.. ఇండిగో ప్రతినిధులతో పాటు సంబంధిత అధికారులకు సమన్లు జారీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**డిసెంబరు 10 నాటికి సాధారణ స్థితికి..**

సిబ్బంది కొరత తదితర కారణాలతో కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఇండిగో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శుక్రవారం ఏకంగా 1,600 విమాన సర్వీసులు రద్దు చేయగా.. శనివారం 800, ఆదివారం 650 సర్వీసులను రద్దు చేసింది. దీంతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డిసెంబరు 10 నాటికి విమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉందని సంస్థ తాజాగా ప్రకటించింది. రీఫండ్, లగేజీ అప్పగించే ప్రక్రియను ముమ్మరం చేసినట్లు వెల్లడించింది.

# సామూహిక గీతా పారాయణం.. లక్షలాది మంది హాజరు!

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా ఆదివారం శ్రీకృష్ణ నామస్మరణ, శంఖనాదాలతో మార్మోగింది. చారిత్రక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సామూహిక గీతా పారాయణానికి లక్షలాది మంది హాజరయ్యారు. 'సనాతన సంస్కృతి సంసద్' అనే సంస్థ 'ఐదు లక్షల స్వరాలతో గీతా పారాయణం' పేరిట ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. బెంగాల్‌తోపాటు పరిసర రాష్ట్రాల ప్రజలు, వివిధ మతాలకు చెందిన సాధువులు తదితరులు పెద్దఎత్తున తరలివచ్చారు. దేశంలోనే ఇది అతిపెద్ద సామూహిక గీతా పారాయణమని భావిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**అంజనాద్రికి నృత్య నీరాజనం!**

పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద బోస్, కేంద్రమంత్రి సుకాంత మజుందార్ తదితరులు పాల్గొని భగవద్గీత శ్లోకాలు పఠించారు. అనంతరం శాంతి, అహింసల గురించి మాట్లాడారు. రాష్ట్ర ఆధ్యాత్మిక వారసత్వాన్ని మరోసారి గుర్తుచేసేందుకు, పవిత్ర గ్రంథాల ద్వారా సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రద్దీ నిర్వహణ, భద్రత, అత్యవసర వైద్యసేవల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి 6.5 లక్షలమందికిపైగా హాజరైనట్లు భాజపా ప్రతినిధి అమిత్ మాలవీయ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

# సరిహద్దు రహదారులు.. జాతీయ భద్రతకు జీవనాధారాలు: రాజ్‌నాథ్ సింగ్

మొదటి పేజీ తరువాయి

సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పడానికి ఈ ప్రాజెక్టులే ఉదాహరణలని అన్నారు. కేంద్ర పాలిత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్ము, కశ్మీర్‌తోపాటు సరిహద్దు రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, మిజోరంలలో వ్యూహాత్మకంగా 28 రహదారులు, 93 వంతెనలు, మరో నాలుగు ఇతర ప్రాజెక్టులను బీఆర్‌వో నిర్మించింది. ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా జమ్ముకశ్మీర్‌లోని లేహ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. మన సైనికుల శౌర్యం, ధైర్యం మనందరికీ స్ఫూర్తి అని, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ఈ ప్రాజెక్టులు అంకితమని అన్నారు. రోడ్డు నెట్‌వర్క్, రియల్ టైమ్ కమ్యూనికేషన్, ఉపగ్రహ ఆధారిత నిఘా తదితర సౌకర్యాలు మన సైనికులు మరింత వేగంగా, సమర్థంగా పని చేసేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు అనుగుణంగా నూతన సాంకేతికతను వినియోగించి, సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు 'బీఆర్‌వో'ను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.

సాయుధ బలగాలతోపాటు బీఆర్‌వో సిబ్బంది, సరిహద్దు ప్రాంతాల పౌరులు జాతీయ భద్రతలో భాగస్వాములవుతున్నారని కితాబిచ్చారు. ఇదే స్ఫూర్తి కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లద్దాఖ్‌లోని దర్బుక్– శ్యోక్– దౌలత్ బెగ్ ఓల్డి మధ్య 920 మీటర్ల పొడవున నిర్మించిన సొరంగం గురించి రాజ్ నాథ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదో ఇంజినీరింగ్ అద్భుతమని కొనియాడారు. వాతావరణపరంగా ఎలాంటి క్లిష్టపరిస్థితులు ఎదురైనా రవాణాకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా దీనిని నిర్మించినట్లు చెప్పారు. అంతేకాకుండా హిమపాతాల సమయంలోనూ సైన్యం ఆయుధాలు రవాణా చేసేందుకు ఇది వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందన్నారు.

# కడప నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్.. 11న ప్రత్యేక సమావేశం

మొదటి పేజీ తరువాయి


**ఇవాళ జాయింట్ కలెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చారు.**




ఇటీవలే వైకాపా నేత సురేష్ బాబును మేయర్ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అవినీతి అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న సురేష్ బాబును పదవి నుంచి తొలగించింది. డిప్యూటీ మేయర్‌గా ఉన్న ముంతాజ్ బేగంను నియమించారు. అయితే, మరో 5 నెలల్లో పాలకవర్గం పదవీకాలం గడువు ముగుస్తున్న నేపథ్యంలో నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయటానికి తీర్మానాలు తప్పనిసరి అని భావించిన నేపథ్యంలో మేయర్ ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్.. మేయర్ పదవి కోసం నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్ పై సురేష్ బాబు హైకోర్టులో శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన వేసిన పిటిషన్ పైన ఈనెల 9న హైకోర్టు విచారణ జరపనుంది.

# విద్యాశాఖను భ్రష్టు పట్టిస్తున్న ఇన్ చార్జి డీఈవో లు ఎందరో

**కరీంనగర్ డీఈఓ ఆఫీస్ లో లెక్కలు, విద్యార్హతలు బయటపెట్టని మాజీ డీఈవో జనార్దన్ రావు**







**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 07 డిసెంబర్**

తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో వరుసగా ఏసీబీ దూకుడులతో ఇన్ చార్జి డీఈవో ల గుండెల్లో గుబులు రేగుతున్నాయని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

హనుమకొండ, మహబూబ్ నగర్, కరీంనగర్ జిల్లాలలోని ఇన్ చార్జి డీఈఓ లు విద్యాశాఖను భ్రష్టు పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

హనుమకొండలో ఇన్ చార్జ్ డీఈవో వెంకట్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ఇటీవలనే ఓ ప్రైవేట్ పాఠశాల రెనువల్ నిమిత్తం 60 వేలు లంచంగా తీసుకుంటూ ఎసిబి కి రెడ్ హ్యాండెడ్ గా దొరకడంతో ఉపాధ్యాయ వర్గాలు, మేధావి వర్గాలు. ప్రశ్నించే గొంతుకలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నాయి.

మహబూబ్ నగర్ జిల్లాలో ఇన్ చార్జి డీఈవో రవీందర్ ఒక ఉపాధ్యాయుడి నుండి లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి దాడులతో తన అవినీతి దందా వెలుగులోకి వచ్చిన విషయం విధితమే.

ఇలా విద్యాశాఖలో అవినీతి తిమింగిలాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ఉపాధ్యాయ సబ్బండ వర్గాలలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి.

కరీంనగర్ జిల్లా విషయానికి వస్తే మాజీ డీఈవో సి.హెచ్.వి.ఎస్.జనార్దన్ రావు కోరిన ఆర్.టి.ఐ. సమాచారము ఇవ్వకుండా సంవత్సరాలు గా తప్పించుకు తిరుగుతూ హైదరాబాదు కు మకాం మార్చాడు.

ప్రస్తుతం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లో మధ్యాహ్న భోజనం (యం.డి.యం) విభాగం లో విధులు నిర్వహిస్తున్నారు.

మాజీ డీఈవో జనార్దన్ రావు నాలుగు సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాలో విద్యాశాఖను గాడి తప్పిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడడం గమనార్హం.

కరీంనగర్ డీఈవో ఆఫీసుకు వివిధ రూపేణా మంజూరు కాబడిన నిధులు, తీర్మానాలు, యూసిల వివరాలు బహిర్గతం చేయడం లేదు.

ప్రధానంగా పుట్టిన తేదీ, విద్యార్హతలు, సర్వీస్ బుక్ లో నమోదు కాబడిన పుట్టిన తేదీ తదితర విషయాలను గోప్యంగా ఉంచడంతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు దాకా వెళ్లడం జరిగిందని ప్రశ్నించే గొంతుక, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ తక్షణమే స్పందించి కోరిన ఆర్.టి.ఐ సమాచారం ఇప్పించాలని "డిమాండ్" చేశారు.




ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య

# కమలాపూర్ మండలం గూడూరులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బుడిగ శోభ.

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 07**



గ్రామంలో ర్యాలీ నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి వనజ కళాధర్ గారి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయాలని వార్డు మెంబర్ల అందరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. గౌరవం ఉంటే గుండెల్లో ఉండాలి తప్ప కాళ్లు మొక్కే పద్ధతి మంచిది కాదు. నా జీవితంలో నా తల్లిదండ్రులకు కాలు తప్ప ఎవరి కాళ్లు మొక్క లేదు. పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీసులో ఏదైనా పని పడితే మనం ప్రజల కోసం ఉన్నాం... ప్రజలకు సేవ చేసి అన్ని పనులు చేయించే బాధ్యత వనజ కళాధర్ గారి మీద ఉంటదని మనవి చేస్తున్నాను. రెండేళ్లుగా నేను ఇక్కడికి రాకపోయినా మా ఇంటికి ఫీజు కోసం, హాస్పిటల్ కోసం, ఉద్యోగాల కోసం వచ్చిన వారికి లేదనకుండా సేవ చేస్తున్నాను. నేను మీ మీద నమ్మకం తోటి తెలంగాణలో 45 నియోజకవర్గాలలో ప్రచారం చేశాను. కెసిఆర్ ను ఒడగొట్టాలని గజ్వేల్ కూడా వెళ్లాను. ఇక్కడ కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయి... ఇక్కడ మాత్రం కొంగు చాచంగానే, చచ్చిపోతామని బెదిరిస్తే ఓట్లు వేసి వారిని గెలిపించారు. ఆనాడు జమునమ్మ హుజురాబాద్ వచ్చి ఒక్కనాడు ఆయన ఏడిస్తే ఐదేళ్లు మీరు ఏడుస్తారని చెప్పింది. ఈటల రాజేందర్ తట్టెడు మట్టి కూడా తీయలేదు అని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది ఒక రూపాయి పని జరిగిందా..?కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఒక్క రూపాయి కూడా లేదు. సర్పంచులు గెలిచిన బిల్లులు వచ్చే పరిస్థితి లేదు. ఉపాధి హామీ పైసలు, గ్రామపంచాయతీ బిల్డింగులు, అంగన్వాడి భవనాలు, స్మశానవాటికలు అన్నిటికీ డబ్బులు ఇచ్చేది కేంద్రమే. తినే బియ్యం కేజీ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే ఐదు కేజీలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. హామీలు ఇచ్చి నెరవేర్చే పరిస్థితి లేదు. గుడికో, బడికో, సీసీ కెమెరాలకు, మట్టి రోడ్ల కోసం ఎక్కడైనా పైసలు తీసుకువచ్చి చేస్తా అని హామీ ఇచ్చారు అవి అమలు చేసే ప్రయత్నం చేస్తాను. 25 ఏళ్ల క్రితం ఇక్కడికి వచ్చిన నాడు నేనెవరో తెలియకపోయినా గెలిపించారు. కమలాపూర్ ప్రతిష్టను గాని హుజురాబాద్ గౌరవాన్ని ఎక్కడ భంగం కలగనివ్వలేదు. ఇది నా కన్న గడ్డ. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే. ఇది జన్మభూమి అది కర్మభూమి. మల్కాజిగిరి లో 70 లక్షల మంది ప్రజలు ఉంటే 40 లక్షల ఓట్లు పడితే నాకు 4 లక్షల మెజారిటీ వచ్చింది. అక్కడ ఒక రూపాయి పని చేయకపోయినా ఈటల రాజేందర్ లాంటి వాడిని కాపాడుకోవాలని ఈయన ఉంటేనే పేదలకు అండగా ఉంటాడు అనీ నన్ను గెలిపించారు... ఇప్పుడు వాళ్ళ రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నాను. ఇక్కడ ఎలా అయితే పేరు వచ్చిందో మల్కాజిగిరిలో కూడా అంతే పేరు వచ్చింది. రాబోయే కాలంలో మనం గొప్పగా ముందుకు పోవాలంటే సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి మీకు అండగా ఉంటానని తెలియజేస్తున్నాను. బండి వనజ కళాధర్ గారి ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

# అగ్రహారంలో అభిమానులు ఇచ్చిన తేనేటి విందులో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7**



లక్కిరెడ్డి పల్లె మండలం కుర్నూతల పంచాయతీ అగ్రహారం నందు టిడిపి వార్డు మెంబర్లు కొత్తపల్లె ఓబులమ్మ,మావిళ్ళ గీత ఆహ్వానం మేరకు తేనీటి విందు హాజరైన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి

అనంతరం అగ్రహారం వార్డు మెంబర్లు కొత్తపల్లె ఓబులమ్మ మాట్లాడుతూ మా ఊరి నందు రోడ్లు సరిగా లేవని ,డ్రైనేజీలు లేనందు వలన మురుగు నీరు రోడ్ల పై పారుతున్నాయని వాటి వల్ల అనారోగ్యం భారిన పడుతున్నాం అని దయచేసి సిమెంట్ రోడ్లు,డ్రైనేజీలు వచ్చేలా చూడాలని అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్ ను , మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి నీ కోరారు టిడిపి నాయకులు మాట్లాడుతూ..మంత్రి టిడిపి నాయకులురాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయన చొరవ తో మీ సమస్యలు ప్రతి ఒకటి తీరుస్తాము అని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో కొత్తపల్లె నాగేంద్ర,మావిళ్ళ గిరి బాబు,మావిళ్ళ గిరి, మండ్ల వెంకటరమణ ,, దామ నారాయణ, కొత్తపల్లె నాగరాజ, జొన్న శ్రీనివాసులు, మండ్ల పవన్ కుమార్,మండ్ల వెంకటేష్,మహేంద్ర, రెడ్డిశివ, దాదీనేని పవన్ కుమార్ కొత్తపల్లె యోగాంజినేయులు, మణి,మావిళ్ళ మారుతి, అన్నయ్య ,గంగరాజు, నియోజకవర్గ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, పచ్చిపాల ధర్మా రెడ్డి హాస్పిటల్ కమిటీ చైర్మన్‌వెంకట్రామరాజు,Gవెంకట్రామరాజు,మాజీ ఎంపిటిసిరాజేంద్ర రెడ్డి,పటాన్ సాదుల్లా,గోర,jk టైలర్, రవి ఆచారి,గురుమూర్తి,మాజీ డీలర్లు వెంకటేష్, రామయ్య ,అశోక్ , నసరుద్దీన్ , తదితరులు పాల్గొన్నారు

## జ్యోతి ప్రజ్వలన చేసిమహాభారత ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు




**జగిత్యాల డిసెంబర్ 07 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల రెడ్డి కన్వెన్షన్ హాల్ లో శృంగేరి శారద పీఠ ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రిచే మహాభారత ప్రవచన మహాయజ్ఞం 2వ రోజు కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాభారత ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డా.శంకర్,టివి సూర్యం, కుసరి అనిల్,కోటేశ్వర రావు,వంశీ బాబు,గంగాధర్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మల్లన్న స్వర్ణ రథోత్సవం

శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీశైలంలో స్వామి వారికి బంగారు రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ రథోత్సవంలో శ్రీశైల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటా రెడ్డి పాల్గొని స్వర్ణ రథాన్ని లాగారు. మాడ వీధుల్లో స్వామి వారు భక్తులకు స్వర్ణ రథంపై నుంచి దర్శనభాగ్యం అందించారు. శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు స్వర్ణ రథం అందించిన విషయం తెలిసిందే.

స్వామి వారి సేవలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కోటారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మల్లన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. రథోత్సవంలో శ్రీశైల దేవస్థానం ఈవో, బోర్డు సభ్యులు, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల డిసెంబర్ 07 జన సముద్రం జిల్లా ప్రతినిధి**




జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 21 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్,చెట్పల్లి సుధాకర్, జంబర్తి శంకర్,రాజేశ్వర్ రెడ్డి, ములసపు మహేష్,కొలగాని సత్యం ,సురేష్, శరత్ రావు, ప్రభాత్ సింగ్ ఠాగూర్,ఏనుగుల రాజు,వంశీ బాబు,ఆసుపత్రిసిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజా భద్రతలో హోం గార్డులది కీలక పాత్ర. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7**




ప్రజల భద్రతను కాపాడడంలో హోంగార్డులది కీలక పాత్ర అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు ఆదివారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో 63వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పరేడ్ లో ఎస్పీ అశోక్ పాల్గొన్నారు. ట్రాఫిక్, ఎన్నికలు, నైట్ పెట్రోలింగ్, నేర నిరోధం, విపత్తు నిర్వహణలో హోం గార్డుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. కళాబృందం అవగాహన కార్యక్రమాలను అభినందించారు. హోం గార్డుల సంక్షేమం కోసం భత్యాల పెంపు, బీమా, రెయిన్ కోట్లు, జాకెట్లు పంపిణీ చేశారు. ఉత్తమ సిబ్బందికి బహుమతులు అందజేశారు.

## రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే

**జగిత్యాల డిసెంబర్ 07 జన సముద్రం జిల్లా ప్రతినిధి**




జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యం లో 2nd రాష్ట్ర స్తాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కరాటే మాస్టర్ రచ్చ శ్రీనివాస్ కి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి,Adv రాజిరెడ్డి, కుసరి అనిల్ కోటేశ్వర రావు వంశీ బాబు, కరాటే మాస్టర్ లు లింగన్న శ్రీనివాస్ అరుముల్ల పవన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి, డిసెంబర్ 6**




మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మాచర్ల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు లో జరిగిన హెర్బాలైఫ్ కంపెనీ మీటింగ్

**జనసముద్రంన్యూస్, గుంటూరు, డిసెంబర్7**



హెర్బాలైఫ్ న్యూట్రిషన్ ఇంటర్నేషనల్ కంపెనీ మీటింగ్ ఆదివారం గుంటూరు పట్టణంలోని అమరావతి రోడ్డులో గల బండ్లమూడి కళ్యాణ మండపం (గార్డెన్స్)లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ లంచ్ ఏర్పాటు చేశారు.

## దుర్గి లో జరిగిన చాత్తాద శ్రీవైష్ణవ అయ్యవార్ల సమావేశం

**జనసముద్రంన్యూస్, దుర్గి, డిసెంబర్ 7**



సాంప్రదాయాలు, సంస్కృతి ని, రామానుజమత సిద్ధాంతాలు కాపాడాలని, సమతా మూర్తి శ్రీమద్ రామానుజ చార్యుల వారి దేవాలయాన్ని నిర్మించాలి అని సాత్తాదా అయ్యవార్లు అందరు కలిసి కట్టుగా దేవాలయ నిర్మాణ కార్యక్రమం లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లో జరిగిన ఈ కార్యక్రమానికి వెల్దుర్తి నుండి చాత్తాద శ్రీ వైష్ణవ అయ్యవారు లక్ష్మయ్య , ఎస్పీ మురళీకృష్ణ, కేశపట్నం రామానుజ సూరి, కేశపట్నం నరసింహారావు, తిరువాయిపాటి వెంకయ్య మరియు సాత్తద అయ్యవార్లు అందరూ హాజరయ్యారు.

## అనారోగ్యంతో మృతి చెందిన నారాయణరెడ్డి మాతృమూర్తి భౌతికకాయానికి నివాళులర్పించిన టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి..

**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7**



ఆదివారం రోజు మధ్యాహ్నం మండలంలోని బండపల్లి గ్రామం వెంకట్ రెడ్డిగారిపల్లి కి చెందిన నారాయణరెడ్డి రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ(75) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మిన్నంరెడ్డి.మౌర్య రెడ్డి.. వీరితోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు..

# గ్రామ అభివృద్ధి కోసం అధికార పార్టీ నాయకులను గెలిపించండి: బర్రె జహంగీర్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో నందనం గ్రామ పంచాయతీ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మట్ట ఊర్మిళ అంజయ్య గౌడ్, వార్డ్ సభ్యుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, ఎన్నికల సమన్వయకర్త కోరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నందనం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మట్ట ఊర్మిళ అంజయ్య గౌడ్ కీ మద్దతుగా నిర్వహించిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.


కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు, భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఈ రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పార్టీలకతీతంగా ఎటువంటి పక్షపాతం చూపకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేశారని చెప్పారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే భువనగిరి నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. నందనం గ్రామ పంచాయతీ భవిష్యత్ లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగి, ప్రజలకు అవసరమైన సేవలు, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోకొండాపురం చంద్రమౌళి గ్రామ శాఖ అధ్యక్షులు, కొండాపురం ప్రసాద్, కొండాపురం బాలరాజ్, మట్ట సైదులు,కళ్లెం నరేష్,K పార్వతమ్మ,సింగిరెడ్డి పెంటా రెడ్డి, సైదులు సమన్వయకర్త పిట్టల బాలరాజ్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యువజన కాంగ్రెస్ నాయకులు ఎనగండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం కోసం ఉధృతమవుతున్న ఉద్యమం

**●రెండో రోజుకు జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు**

**●రాయచోటి వద్దు కడప ముద్దు**

**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7:**





ఒంటిమిట్టను కడప జిల్లాలోనే కొనసాగించాలి.. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలి.. అంటూ ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు ఆదివారంరెండో రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో ఉద్యమం రోజు రోజుకు ఉధృత రూపం దాల్చుతోంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి దీక్షలో పాల్గొంటున్న వారితో కలిసి నిలబడి సంఘీభావం తెలుపుతున్నారు.

రెండవ రోజు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో కట్టా యానాదయ్య, చల్లా రోశయ్య, కట్ట చలపతి, నంద్యాల వెంకటేష్, అవసాని రమణయ్య, చినబాబు లు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉదయం నుంచే దీక్షా ప్రాంగణంలో కూర్చుని మౌనంగా, క్రమశిక్షణతో నిరసన కొనసాగించారు. వీరిని చూసి స్థానిక ప్రజలు, యువత, పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధైర్యం చెబుతూ వారికి మద్దతు పలికారు.

## సంఘీభావం తెలిపిన నాయకులు

ఈ దీక్షా శిబిరాన్ని అడ్వకేట్ రామదాసు, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గెడ్డం నాగేశ్వర్ రెడ్డి, అలాగే సిద్ధవటం మండలం నుంచి పుత్త రామచంద్రయ్య, చంద్రలు సందర్శించి దీక్షలో పాల్గొన్న వారిని అభినందించారు. వారు మాట్లాడుతూ, ఒంటిమిట్టకు కడప జిల్లాతో చారిత్రక, సాంస్కృతిక, పరిపాలనా పరమైన బలమైన అనుబంధం ఉందని, దాన్ని విస్మరించి తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజావ్యతిరేకమేనని స్పష్టం చేశారు. ఒంటిమిట్ట ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం గౌరవించాల్సిందేనని వారు హెచ్చరించారు.

## నినాదాలతో దద్దరిల్లిన దీక్షా శిబిరం


దీక్షా ప్రాంతమంతా ‘వద్దురా వద్దురా రాయచోటి వద్దురా‘, ఒంటిమిట్ట కడప జిల్లాకే కావాలి‘, ‘ప్రజల మాటే తుది తీర్పు‘ వంటి నినాదాలతో మార్మోగింది. ఈ నినాదాలు విన్న ప్రతి ఒక్కరి గుండెల్లో ఒంటిమిట్ట పట్ల ఉన్న అనుబంధం, ఆవేదన స్పష్టంగా కనిపించింది. ఈ ఉద్యమం ఇక వ్యక్తిగతమైంది కాదని, సామూహిక ప్రజా ఉద్యమంగా మారిందని పరిసర ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది.

## డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం

జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేవరకు ఈ రిలే నిరాహార దీక్షలు ఆగవని తెలిపారు. అవసరమైతే రాస్తారోకోలు, బంద్‌లు, మహాధర్నాలు వంటి తదుపరి దశ ఉద్యమాలకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కడప జిల్లాలోనే కొనసాగాలని తమ లక్ష్యమని, ప్రజలే తమ బలమని వారు ధీమా వ్యక్తం చేశారు. అలాకానిపక్షంలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని స్పష్టమైన డిమాండ్ చేశారు.

# కళావిహీనంగా మారిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 7 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వారిచే నిర్మించబడ్డ పాత పంచాయతీ ఎదురుగా ఉన్న ఒకప్పుడు కళకళలాడిన శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహం చూసి భక్తులు, గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. దుమ్ము పట్టి ,రంగులు లేక కళావిహీనంగా తయారైంది. విగ్రహం కింద భాగం పిచ్చి మొక్కలతో అడవిలాగా తయారయ్యింది. విగ్రహం పూర్తిగా కనబడకుండా చెట్లు పెరిగాయి. ఒకప్పుడు శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులు , సందర్శకులు, ఆగి మరి ఈ విగ్రహం దగ్గర ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపేవారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉంది అంటే ఇక్కడ ఒకప్పుడు విగ్రహం ఉండేది. ఇప్పుడు ఎక్కడ ఉందని భక్తులు గ్రామస్తులను అడుగుతున్న పరిస్థితి ఏర్పడింది. దేవస్థానం వారు పూర్తిగా పట్టించుకోవడమే మానేశారు. ఇప్పుడైనా దేవస్థానం అధికారులు స్పందించి విగ్రహానికి రంగులు వేసి సందర్శించేందుకు వీలుగా ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయాలని పూర్వవైభవం తీసుకురావాలని గ్రామస్తులు భక్తులు కోరుచున్నారు.

# నేత్రపర్వంగా శివ కల్యాణం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 7 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాళయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో మార్గశిర ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ఆదివారం నేత్రపర్వంగా శివ పార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. ఈ ఆలయ ముఖమండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతి సమేత శివయ్య కళ్యాణమూర్తులను ఉంచి అర్చకులు పుష్పలంకారాలు చేశారు. శుభ ముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపచేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మేళ తాళాలు,మంగళ వాయిద్యాల నడుమ ఈ వేడుక అత్యంత వైభవంగా జరిగింది.

# చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెంలో ఎక్స్చేంజ్ వారి దాడులు

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 07**



ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆధ్వర్యంలో , ఎ ఈ ఎస్ పాండురంగరావు మరియు అజయ్ సింగ్ మరియు పోలీస్ సి. ఐ క్రాంతి కుమార్ మరియు ఈ ఎస్ టి ఎఫ్ సి. ఐ శ్రీమతి. ఆర్. సత్యవతి మరియు ఏలూరు స్టేషన్ ఎస్ ఐ. సుధీర్ మరియు భీమడోలు ఎస్. ఐ. శ్రీ. బి. రామస్వామి చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామం లో ఎక్సైజ్ నేరములు కొరకు విశ్రుతంగా దాడులు నిర్వహించగా వడిత్య లక్ష్మీ కు సంబంధించిన (10) లీటర్లు నాటు సారాయిని స్వాధీనపరుచుకుని అదే గ్రామానికి చెందిన వడిత్య మణి కు సంబందించిన (100) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, ఆ ఇరువురిపై పై కేసు నమోదు చేయడమైనది ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపారు. తదుపరి నాగిరెడ్డిగూడెం గ్రామంలో నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారాయి నిర్మూలనకై అవగాహనా సదస్సు నిర్వహించడమైనది.తదుపరి డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా వారు ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి స్టేషన్ నందు రికార్డు లను పరిశీలించి స్టేషన్ అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినారు అని స్థానిక ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపినారు.

# మీ ఇంటి ఆడబిడ్డని ఒక్క అవకాశం ఇవ్వండి : సర్పంచ్ అభ్యర్థి సుజాత.

**కరకగూడెం, డిసెంబర్ 7, జనసముద్రం న్యూస్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కరకగూడెం మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కరకగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పోలేబోయిన సుజాత, వార్డు సభ్యుల గెలుపు కొరకు వారికి కేటాయించిన గుర్తుల పై మీ అమూల్యమైన ఓటువేసి గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు , మండల నాయకులు జలగం కృష్ణ ,ముంజాల సాయి బాబ , చందా వెంకట రత్నమ్మ , దెంచనల రాజేంద్ర ప్రసాద్ , వార్డు మెంబర్ అభ్యర్థులు, కార్యకర్తలు మహిళలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుగినేపల్లిలో కాంగ్రెస్ పార్టీలో 10 కుటుంబాలు చేరిక.



**పినపాక, డిసెంబర్ 7, జనసముద్రం న్యూస్.**

పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం.

పినపాక మండలంలో 23 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు. శనివారం పినపాక మండలం దుగినేపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన సమక్షంలో 10 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కేశవార్జున్, బోడ రమేష్, బిల్లం సాంబశివరావు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి ఇచ్చిన తేనీటి విందు లో పాల్గొన్న కొండా భాస్కర్ రెడ్డి, రెడ్డెయ్య యాదవ్, పోలి రెడ్డి సుబ్బారెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 7**





లక్కిరెడ్డి పల్లె మండలం చౌటపల్లి పంచాయతీ చౌటపల్లి మాజీ ఎంపిపి ఉమాపతి రెడ్డి ఇచ్చిన తేనీటి విందులో పాల్గొన్న ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి, అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి,సురేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఇంటి వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఆరిఫ్, మార్ల మోహన్ రెడ్డి,బీసీ నాయకులు బాబు స్టూడియో విజయ్ భాస్కర్,హాస్పిటల్ చైర్మన్ వెంకట్రామరాజు, హాస్పిటల్ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి,గోర, వాసు బడుగు,జె కె టైలర్, పటాన్ సాదుల్లా,ముక్తార్ అహ్మద్,పచ్చిపాల ధర్మారెడ్డి, మాజీ డీలర్లు వెంకటేష్ రామయ్య, గురుమూర్తి, వేదుక శ్రీనివాసులు, నసరుద్దీన్,అంజి, రవి ఆచారి,రవి,వేదమూర్తి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఆనందాశ్రమంలో ఘనంగా ఆరుద్రోత్సవం

**దొనకొండ డిసెంబర్ 7 జన సముద్రం :**



మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో మార్గశిర మాస ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజాము నాలుగు గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి మహా నైవేద్యంలు మహా మంగళహారతులు ఇచ్చారు ఆశ్రమ అర్చకులు మణి బాబు శర్మ మాట్లాడుతూ మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రం ప్రదోషకాలంలో ఎవరైతే శివాభిషేకాలు చేస్తారో వారికి శివానుగ్రహం కచ్చితంగా కలుగుతుందనారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదములు అందజేశారు

# జపాన్ అభిమానుల కోరిక నెరవేరింది



ప్రభాస్ కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' రెండు భాగాల్ని కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో రూపొందించిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఇండియాలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ఈ నెల 12న జపాన్ ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే జపాన్‌లో సందడి చేస్తూ.. అక్కడి అభిమానులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు ప్రభాస్. ఈ సందర్భంగా జపాన్ అభిమానుల కోరిక ఇప్పుడు నెరవేరిందంటూ ఆయనకు ఓ లేఖ రాశారు రాజమౌళి. దీన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు ప్రభాస్. "జపాన్‌లో అభిమానులకు నువ్వంటే ఎంత ఇష్టమో ఇప్పటికే నీకు అర్థమై ఉంటుంది. నీకు వారి అభిమానం చూసి ఆనందబాష్పాలు వస్తాయని నాకు తెలుసు. నేను జపాన్‌కి నాలుగు సార్లు వెళ్లాను. వెళ్లిన ప్రతిసారీ అందరూ నన్ను 'ప్రభాస్ ఎప్పుడు వస్తారు?' అని ఒక్కటే ప్రశ్న అడిగేవారు. ఇన్ని రోజులకు నా బాహుబలి అక్కడ సందడి చేస్తున్నాడు. జపాన్‌లోని మా అభిమానుందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నా" అంటూ ఆ లేఖలో రాసుకొచ్చారు రాజమౌళి. ప్రస్తుతం ఈ లెటర్ సోషల్ మీడియాలో సందడి చేస్తుంది.

## అన్న రియల్‌హీరో



సమాజానికి ఒక రియల్ హీరో అవసరమైనప్పుడల్లా అన్నగారిలా వచ్చే ఆ పోలీసు కథేమిటో తెలియాలంటే 'అన్నగారు వస్తారు' చూడాల్సిందే. కార్తి కథానాయకుడిగా నటించిన చిత్రమిది. కృతిశెట్టి కథానాయిక. నలన్ కుమారస్వామి దర్శకుడు. స్టూడియో గ్రీన్ పతాకంపై కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్, కామెడీ కథతో రూపొందిన ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు హరీశ్‌శంకర్ శనివారం ఈ సినిమా ట్రైలర్‌ని ఎక్స్ వేదికగా విడుదల చేశారు. థియేటర్లో చూడాలనే ఆసక్తిని రేకెత్తించేలా ట్రైలర్ ఉందని ఆయన చిత్రబృందాన్ని అభినందించారు. ఇందులో కార్తి పోలీసు అధికారిగా కనిపించనున్నారు. ఆ పోలీసు కథకీ, తెలుగు వాళ్లంతా అన్నగారు అని పిలుచుకునే ఎన్టీఆర్‌కీ సంబంధమేమిటన్నది ఈ సినిమాలో ఆసక్తికరమైన విషయమని ట్రైలర్ చాటుతోంది.

## ఓకే... గురు



సాయి చరణ్, ఉషశ్రీ జంటగా మణికంఠ తెరకెక్కించిన చిత్రం 'ఇట్స్ ఓకే గురు'. క్రాంతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. దర్శకుడు మెహర్ రమేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "ఓకే గురు అనేది ఒక మంత్ర. ఎన్ని సమస్యలొచ్చినా 'ఇట్స్ ఓకే' అని ముందుకెళ్లిపోతే జీవితం చాలా ఆనందంగా ఉంటుంది. దాన్నే ఈ చిత్రంలో చూపించాం. కచ్చితంగా ఇది అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుంది" అన్నారు దర్శకుడు మణికంఠ. నిర్మాత క్రాంతి ప్రసాద్ మాట్లాడుతూ.. "మంచి ప్రేమకథతో పాటు అన్ని రకాల భావోద్వేగాలున్న చిత్రమిది. ఒత్తిడిలో ఉన్న వాళ్లు ఈ సినిమా చూస్తే దాంట్లో నుంచి బయటకొచ్చేస్తారు" అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి చరణ్, మోహిత్, దామోదర్ ప్రసాద్, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రష్మిక ఫేస్‌పై కలర్స్ ఎందుకు? రాహుల్ రవీంద్రన్ ఏమన్నారంటే

రష్మిక ప్రధాన పాత్రలో నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' . నవంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని మెచ్చిన ఓ అభిమాని.. క్లైమాక్స్ విషయంలో తనకున్న సందేహాన్ని ఎక్స్ వేదికగా బయటపెట్టాడు. ఈ మేరకు రష్మిక స్టిల్‌ను షేర్ చేస్తూ.. "క్లైమాక్స్‌లో రష్మిక ముఖం, దుస్తులపై అన్ని రంగులు చూపించడం ఎందుకు? 'అర్జున్‌రెడ్డి' సినిమాతో ఏదైనా కనెక్షన్ ఉందా?" అని రాహుల్‌ను ప్రశ్నించాడు. దానిపై దర్శకుడు స్పందించారు. ఏ సినిమాతోనూ సంబంధం లేదని తెలిపారు.

"భూమా (రష్మిక పోషించిన పాత్ర)ను అవమానించేందుకు విక్రమ్ (హీరో దీక్షిత్‌శెట్టి పాత్ర) ఆ రంగులు ఉపయోగిస్తాడు. దానిని స్వీకరించడాన్ని ఆమె నేర్చుకుంది. అది ఆమె జీవితంలో ఒక భాగమని తెలుసుకుంది. అదే భూమాను ధైర్యవంతురాలిగా చేస్తుంది. ఇంట్రావర్ట్ అయిన భూమా.. తర్వాత ఇలా కాలేజీలో అందరి ముందు మాట్లాడేందుకు వెనుకాడదు. అవమానించిన వ్యక్తికి లేని సిగ్గు తనకెందుకు? అన్న పాయింట్‌ని విజువల్‌గా చూపించేందుకే అన్ని కలర్స్ వాడాం" అని రాహుల్ వివరించారు.

'ది గర్ల్‌ఫ్రెండ్' కథేంటంటే?: భూమా దేవి అలియాస్ భూమా, విక్రమ్ పీజీ విద్యార్థులు. ఒకే కళాశాలలో వేర్వేరు కోర్సుల్లో చేరుతారు. తొలి పరిచయంలోనే ఒకరికొకరు నచ్చేస్తారు. విక్రమ్‌ని దుర్గ (అను ఇమ్మానుయేల్) కూడా ఇష్టపడుతుంది. కానీ, విక్రమ్ మాత్రం భూమా తనని అమ్మలా చూసుకునే అమ్మాయని ఆమెనే ప్రేమిస్తాడు. ఆ మాటే విక్రమ్‌పైన భూమాకి మరింత ప్రేమని పెంచుతుంది. అలా చదువుకుంటూనే ప్రేమ ప్రయాణం చేసిన ఆ ఇద్దరూ పరస్పరం మరింత లోతుగా తెలుసుకున్నప్పుడు ఎలాంటి సంఘర్షణ ఏర్పడింది? ఆ ప్రయాణానికి ఒక విరామం కావాలని భూమా ఎందుకు అడగాల్సి వచ్చింది? అసలు ఈ ఇద్దరి మధ్య ప్రేమబంధం నిలిచిందా? లేదా? అన్నది ఈ సినిమా కథ.



## ట్రెడిషనల్ లుక్‌లో అనన్యా పాండే మెరుపులు.. వైరల్ అవుతున్న పట్టు చీర ఫొటోలు!

హిందీ, తెలుగు చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరిస్తున్న నటి అనన్య పాండే. బాలీవుడ్ నటుడు చుంకీ పాండే వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 2019లో వచ్చిన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' చిత్రం ద్వారా ప్రేక్షకులకు పరిచియమైంది. మొదటి సినిమా తోనే మంచి విజయాన్ని అందుకుంది. పునీత్ మల్హోత్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో టైగర్ షాప్, తారా సుతారియా, ఆదిత్య సీల్ కీలక పాత్రలు పోషించారు.

ఆ తర్వాత 'పతి పత్నీ ఔర్ వో' సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఇక 2022లో పూరీ జగన్నాథ్ దర్శకత్వం లో విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన 'లైగర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిందీ ముద్దుగుమ్మ. భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో ఈ అమ్మడికి మళ్లీ తెలుగులో అవకాశాలు లభించలేదు.

ప్రస్తుతం హిందీలోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ రెండు బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తోంది. సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉన్నా.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్రామర్ ఫోటోలతో హీట్ పుట్టించేస్తోంది. లేటెస్ట్ గా ట్రెడిషనల్ లుక్ లో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆరెంజ్ కలర్ సిల్క్ శారీ.. దానికి కాంబి?నేషన్ లో ఆరెంజ్ కలర్ బ్లౌజ్ ధరించి తన అందంతో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోలు మీడియాలో వైరల్ గా మారాయి. ముద్దుగుమ్మ అందాలకు ఫ్యాన్స్ ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.






## మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాలి: రానా దగ్గుబాటి

మనమెప్పుడూ చట్టానికి కట్టుబడి ఉండాల్సిందేనని నటుడు రానా దగ్గుబాటి అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళు తుందని పేర్కొన్నారు. ముంబయిలో ఒక ఈవెంట్‌లో ఎదురైన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రొడక్ట్ క్వాలిటీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే దేనికైనా తాను ప్రచారం చేస్తానని మరో ప్రశ్నకు బదులిచ్చారు. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ప్రముఖులపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. అందులో రానా కూడా ఉన్నారు. సీఐడీ సిట్ విచారణకు ఆయన నవంబరులో హాజరయ్యారు. చట్టబద్ధమైన యాప్ అని తెలుసుకున్నాకే ప్రచారం చేసినట్లు విచారణ అనంతరం మీడియాకు తెలిపారు. ఈ పరిణామాలనుద్దేశించి ముంబయి ఈవెంట్‌లో ప్రశ్నించగా.. రానా రియాక్ట్ అయ్యారు.నిర్మాతగానూ రానా బిజీగా ఉన్నారు. దుల్కర్ సల్మాన్ హీరోగా ఆయన నిర్మించిన 'కాంత' నవంబరులో విడుదలైంది. అందులో ఓ కీలక పాత్ర కూడా పోషించారు. మరోవైపు, శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న 'పరాశక్తి'లో కీలక రోల్ ప్లే చేశారు. ఈ మూవీ 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

## కర్మ సిద్ధాంతంతో..

నవీన్ చంద్ర, వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రధారులుగా సంజీవ్ మేగోటి తెరకెక్కించిన చిత్రం 'పోలీస్ కంప్లైంట్'. బాలకృష్ణ మహరాణా నిర్మాత. రవిశంకర్, శరత్ లోహితశ్వ, పృథ్వీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఇటీవల చిత్రీకరణ పూర్తి చేసుకున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. "కర్మ సిద్ధాంతంతో ముడిపడిన హారర్ థ్రిల్లర్ ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. తెలుగు ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్లింగ్ అనుభూతిని అందిస్తుంది. త్వరలో నిర్మాణానంతర పనులు పూర్తి చేసి విడుదల తేదీని ప్రకటిస్తాం" అన్నారు. ఈ సినిమాకి సంగీతం: ఆరోహణ సుధీంద్ర, సుధాకర్ మారియో, సంజీవ్ మేగోటి, ఛాయాగ్రహణం: ఎస్ఎన్ హరీశ్.